క్లుప్తంగా

'కొత్త ఆవిష్కరణలు సమాజానికి మేలు చేస్తాయి'

బాలానగర్: కొత్త ఆవిష్కరణలు సమాజానికి మరింత మేలు చేకూరుస్తాయని జేఎన్‌టీయూహెచ్ వీసీ కట్టా నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం వర్సిటీలో «మైక్రోవేవ్ రియాక్టర్, ఇట్స్ అప్లికేషన్ టు ఇండస్ట్రీ»అనే అంశంపై ఒక రోజు జాతీయ వర్కు షాపు సెంటర్ ఫర్ పార్మాస్యూటికల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ మంజూర్ హుస్సేన్, వర్కుషాపు కన్వీనర్ డా. అజిత, ప్రొ. జి. కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్ ఒప్పంద అధ్యాపకుల నిరసన



కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న ఒప్పంద అధ్యాపకులు

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులు బేషరతుగా తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో సమ్మె చేశారు. గత 14 రోజులుగా సమ్మె చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ ఖన్నా, శ్రీనివాస్‌రెడ్డి, నరేష్ యాదవ్, శ్రావణ్, రమేష్, శరత్, రవికుమార్, యాదగిరి, సంధ్య, దేవేందర్, రంజిత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్లూమ్ అండ్ క్రాఫ్ట్స్ మేళాకు విశేష స్పందన

మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ క్రాఫ్ట్స్ మేళాకు విశేష స్పందన లభిస్తోందని వ్యవస్థాపక చైర్మన్ మహమ్మద్ అక్బర్ ఆలీ, ప్రధాన కార్యదర్శి గంగాధర్ పేర్కొన్నారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భగల్పూర్ చీరలు, కలంకారి చీరలు, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, ఖాదీ వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, వన్ గ్రామ్ గోల్డ్ వస్తువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ మేళా ప్రతి రోజూ ఉదయం 10.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు.

ముగిసిన థియేటర్ ఆర్ట్ కోర్స్



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్

భాగ్యనగర్‌కాలనీ: జయశంకర్‌కాలనీలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన థియేటర్ ఆర్ట్ కోర్స్ ముగింపు వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. థియేటర్ ఆర్ట్ కోర్స్ అనేది చాలా విలువ కలిగిన కోర్సు అని అన్నారు. ఇటువంటి కోర్సు ఈ సంస్థ వారు ఉచితంగా పేద పిల్లలకి అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బోయ కిషన్, కరీం, కృష్ణ, రవి, రెహ్మాన్ ఆలీ, రవీందర్, షేక్ బీబీ, కె. రాములు, ప్రశాంత్, పి.రమేష్, టి.శ్రీపతి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో కాలనీల అభివృద్ధి

కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



హెచ్‌ఎంటీ శాతవాహనగర్‌లో పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ పరిధిలోని హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై, పనులపై జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్, జలమండలి అధికారులతో, కాలనీవాసులతో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాదయాత్ర నిర్వహించారు. హెచ్‌ఎంటీ శాతవాహన నగర్ కాలనీలో నెలకొన్న సమసమ్యలను తెలుసుకుకేందుకు పాదయాత్ర చేశారు. అనంతరం కిందికుంట చెరువు వద్ద పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి లైట్లను ప్రారంభించారు. కిందికుంట పార్కుకి లైట్ల ఏర్పాటుతో కొత్త శోభ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు సుబ్బారాయుడు, సాయిబాబు, రాము, రాజేశ్వరరావు, సీతారాం, రాజు సాగర్, సత్తార్, శ్రీనివాస్, తమ్మరావు, సుదర్శన్, కేవీరావు, శివ, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధి వినాయక నమో నమః

కూకట్‌పల్లి: నియోజకవర్గం పరిధిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్‌లు, పలు పార్టీల నాయకులు పాల్గొని వినాయకుడికి పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా కూకట్‌పల్లిలోని భజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినయకుడి వద్ద ప్రముఖ వ్యాపార వేత్త కురుమయ్యగారి కొండలరావు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువత అసోసియేషన్ నాయకులు సుదర్శన్‌రావు, కార్తీక్‌రావు, నాగరాజు, భాస్కర్‌రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానంలో కార్పొరేటర్

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి, అంజయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథులకు కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పూజలు చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రె జంగయ్య, మహేందర్‌యాదవ్, బుర్రి యాదగిరి శ్రీనివాస్‌రెడ్డి, ఫీరోజ్‌ఖాన్, పోచయ్య, మట్టి శ్రీను, అద్దాల శ్రీను, మధు, నర్సింహ, వాణి తదితరులు పాల్గొన్నారు.



మాధవి నగర్ గణేష్ మండపంలో విభిన్న వేషధారణలో చిన్నారులు





కూకట్‌పల్లిలోని భజరంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజల్లో, అన్నదానంలో పాల్గొన్న ప్రముఖ వ్యాపార వేత్త కురుమయ్యగారి కొండలరావు



కూకట్‌పల్లిలో గణనాథుని వద్ద అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



పరశురాముడి అవతారంలో ఏకదంతుడు



కేపీహెచ్‌బీ 7వ ఫేజులో వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ మండపంలో భక్తులు



అంజయ్యనగర్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



ఓల్డ్ బోయిన్‌పల్లిలో గణనాథునికి పూజలు చేస్తున్న స్థానికులు



అంజయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



పాపిరెడ్డినగర్ రోడ్డు నెంబర్11 బ్లాక్‌లో మహాగణపతి సన్నిధానంలో జరిగిన పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు



ఈనాడు కాలనీలో వినాయక మండపంలో కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు



ప్రగతినగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద స్థానికులు



జింకలవాడలో వినాయక విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న స్థానికులు



వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు



కేపీహెచ్‌బీ కాలనీలో పూజలో సర్వోత్తంరావు, యోగేష్ ప్రభు, కార్పొరేటర్ మహేందర్, కిషోర్



రాఘవేంద్ర కాలనీలో వినాయక మండపం వద్ద మాజీ కార్పొరేటర్ బాబూరావు



కబీర్‌నగర్ చౌరస్తా వద్ద నెలకొల్పి గణనాథుడికి పూజలు చేసిన కార్పొరేటర్ మహేందర్

రాబోయే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మేడ్చల్ కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అమయ్‌కుమార్

సాక్షి, మేడ్చల్ జిల్లా: రాబోయే సాధారణ ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలని, కలిసికట్టుగా సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అమయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బోగారం హోలీమేరీ ఇంజినీరింగ్ కాలేజీలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు(ఈఆర్వోలు), రిటర్నింగ్ అధికారులు(ఆర్వోలు), 16 మంది జిల్లా నోడల్ ఆఫీసర్లతో ఆయన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు ఎన్నికలకు ఎంత సిద్ధంగా ఉన్నారనే విషయాలపై ఆయన ఆరా తీశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను జిల్లావ్యాప్తంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర విషయాలపై పలు సూచనలు, సలహాలు చేశారు. జిల్లాలో ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేలా ఇప్పటి నుంచే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించి త్వరలో జరిగే సమావేశానికి అధికారులందరూ సమగ్ర సమాచారం, పూర్తి వివరాలతో హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, కీసర, మల్కాజిగిరి ఆర్డీవోలు శ్యామ్‌కుమార్, రాజేష్‌మార్, రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగసమానత్వాన్ని అమలు చేసేందుకు ముందుకురావాలి



రాయదుర్గం: లింగసమానత్వాన్ని తీసుకరావడంలో మారుతున్న ఆలోచనా విధానానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని హెచ్‌సీయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజేరావు పేర్కొన్నారు. హెచ్‌సీయూలో 'లింగ-ఆధారిత హింస: పరిశోధన, అభ్యాసంపై ఇండో జర్మన్ అంతర్జాతీయ వర్క్‌షాప్‌ను జాకీర్ హుస్సేన్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ లింగసమానత్వాన్ని అమలు చేసేందుకు ముందుకురావాలన్నారు. హెచ్‌సీయూ ప్రొఫెసర్ డాక్టర్ షీలా సూర్యనారాయణన్ మాట్లాడుతూ.. భారతదేశంలో మహిళా సాధికారత, పురోగతిని ప్రస్తావించారు.

రేపు శాంతి సరోవర్‌లో బాలబృందావనం

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో 24న బాలబృందావనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. 'బియింగ్ లైక్ ఏ ఫ్లవర్' పేరుతో ఈ కార్యక్రమం సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సాగుతుంది. ఇందులో 9 నుంచి 14 ఏళ్లలోపు వయస్సు కలవారు పాల్గొనేందుకు అర్హులుగా గుర్తించారు. మరిన్ని వివరాలకు 040-23001234లో సంప్రదించవచ్చు.

అన్ని తరాలకు ఆదర్శప్రాయుడు గురజాడ



హెచ్‌సీయూలో నిర్వహించిన గురజాడ సదస్సులో పాల్గొన్న అతిథులు

రాయదుర్గం: రెండు శతాబ్దాల క్రితమే రాడికల్ ఫెమినిస్ట్ గురజాడ అని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సోషియాలజీ ప్రొఫెసర్ గుండెమెడ నాగరాజు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ తెలుగు విభాగం, గురజాడ ఫౌండేషన్ సయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సు రెండవ రోజైన శుక్రవారం ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గురజాడను ఆయన సాహిత్యాన్ని స్మరించుకోవడమంటే గతాన్నీ వర్తమానాన్నీ భవిష్యత్‌ని చర్చించుకోవడమేనని, అది గురజాడ దార్శనికతకు నిదర్శనమన్నారు. గురజాడ అన్ని తరాలవారికి ఆదర్శప్రాయుడన్నారు. గురజాడ ఫౌండేషన్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షుడు గురజాడ అరుణ మాట్లాడుతూ.. గురజాడ అప్పారావు మా ముత్తాత కావడం మా జీవితంలో ఒక అదృష్టమని, ఆ వంశంలో పుట్టినందుకు తాము ఎంతో గర్వపడు తున్నామన్నారు. ఆయన మునిమనమడు గురజాడ రవీంద్రుడు మాట్లాడుతూ.. అసమ్మతి పత్రం చాలా విలువైనదని గురజాడ భావించేవారన్నారు. ఆచార్యులు ఎస్ ఈశ్వర్‌రెడ్డి, జేవి రమణ, శ్రీపురంయజ్ఞశేఖర్, గోనానాయక్, పిల్లల మర్రి రాములు, డి విజయలక్ష్మి, బాణాల భుజంగరెడ్డి, భూక్య తిరుపతి, విజయకుమారి, రామనాథంనాయుడు, గోవిందరావు, ఖాసీమ్, పఠాన్‌ఖాన్, సుంకరగోపాల్ పాల్గొన్నారు.

బీఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో స్పాట్ అడ్మిషన్స్

శామీర్‌పేట్: తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ ఈ విద్యా సంవత్సరానికి టీఎస్‌డబ్ల్యూర్ డీసీడబ్ల్యూ జగద్గిరిగుట్టలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ కోర్సు ప్రవేశ పెడుతున్నట్లు ప్రిన్సిపాల్ ఇష్రత్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ధ్రువపత్రాలు, అకాడమిక్ రికార్డులు, జిరాక్స్ కాపీలతో శామీర్‌పేట్‌లోని టీఎస్‌డబ్ల్యూర్‌డీసీడబ్ల్యూ వద్ద నిర్వహించే స్పాట్ కౌన్సెలింగ్, అడ్మిషన్ ప్రక్రియకు హాజరుకావాలని కోరారు. వివరాలకు ఫోన్: 91210 04530.

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రాకపోకలు బంద్

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి కింద భారీగా వరద నీరు చేరడంతో శుక్రవారం రాకపోకలు నిలిచిపోయాయి. రాత్రి కురిసిన వర్షానికి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. మసీద్‌బండ మీదుగా వచ్చే వరద గోపీచెరువు, చాకలి చెరువు మీదుగా రైల్వే అండర్ బ్రిడ్జి కిందికి చేరడంతో భారీగా వరద నీరు నిలిచింది. భెల్ చౌరస్తా నుంచి తారానగర్ మీదుగా వచ్చే వాహనాలను, గచ్చిబౌలి నుంచి తారానగర్ మీదుగా భెల్ చౌరస్తా వైపు వచ్చే వాహనాలను నల్లగండ్ల రైల్ ఓవర్ బ్రిడ్జి మీదుగా మళ్లించడంతో వాహనాదారులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది.



మహిళలకు పసుపు బొట్టు



పసుపు బొట్టు కార్యక్రమంలో పాల్గొన్న మహిళా భక్తులు

కూకట్‌పల్లి: వినాయక నవరాత్రుల మహోత్సవంలో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి వినాయక భక్తబృందం కమిటీ చైర్మన్ నాయినేని సూర్య ప్రకాష్‌రావు సౌజన్యంతో మహిళా భక్తుల కోసం పసుపుబొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 8వేల మంది మహిళలు పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేశారు. అనంతరం సూర్య ప్రకాష్ రావు మాట్లాడుతూ... ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుతూ పసుపు బొట్టు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ అర్కనపల్లి సూర్యారావు, కమిటి అధ్యక్షులు చౌదరి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి జి. పాపారావు, కోశాధికారి సిహెచ్. సూర్యారావు, కార్యదర్శి అనంత నాగరాజు, వెంగళరావు, నర్సింగరావు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్



కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న సంస్థ చైర్మన్ భిక్షపతియాదవ్

భాగ్యనగర్‌కాలనీ: పేదలకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆదుకుని అక్కున చేర్చుకొని వైద్యం, విద్య, మౌలిక సదుపాయాలు అందిస్తుందని ట్రస్ట్ చైర్మన్ ఎం. భిక్షపతి యాదవ్ అన్నారు. నియోజకవర్గంలో ఏదో ఒక ప్రాంతంలో నిరంతరాయంగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం హైదర్‌నగర్ డివిజన్‌లోని తులసీనగర్ కమ్యూనిటీ హాల్ వద్ద కంటి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించామన్నారు. సుమారు 400 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌కుమార్, నరసింహాచారి, సీతారామరాజు, చంద్రమౌళి, రమణారెడ్డి, ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చా

- పాదయాత్రలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- కేపీహెచ్‌బీ డివిజన్‌లో పాదయాత్ర షురూ..

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం పాదయాత్ర 40వ రోజు చేపట్టారు. నియోజకవర్గంలో అన్ని డివిజన్‌లలో చేస్తున్న పాదయాత్ర నేటి నుంచి కేపీహెచ్‌బీకాలనీలో కొనసాగించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మంగళ హారతులు, పూలతో స్వాగతం పలికారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో ఇప్పటికే నియోజకవర్గంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చామని అన్నారు. పాదయాత్రలో చిన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తున్నారని వాటిని అక్కడే వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. అదే విధంగా అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, గృహలక్ష్మి పథకాలను అందజేస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యే కృష్ణారావుకు పూలతో స్వాగతం పలుకుతున్న కేపీహెచ్‌బీ డివిజన్ మహిళలు



స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు



పాదయాత్రలో స్థానిక యువతిని పలకరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు